# సెమీకండక్టర్ @ మేడ్ ఇన్ ఇండియా

### క్యాన్సర్‌ను గుర్తించే కృత్రిమ మేధ సాధనం




- సాధారణ కణాలకు క్యాన్సర్ కణాలకు మధ్య వైరుధ్యాన్ని అత్యంత కచ్చితత్వంతో గుర్తించే ఏఐఎన్యూ (ఏఐ ఆఫ్ ద న్యూక్లియస్) కృత్రిమ మేధ (ఏఐ) సాధనాన్ని స్పెయిన్ పరిశోధకులు అభివృద్ధి చేశారు.
- స్టార్మ్ అనే ప్రత్యేక మైక్రోస్కోపీ విధానంతో సేకరించిన హై రిజల్యూషన్ చిత్రాలను ఇందులో ఉపయోగించారు. ఈ సాధనం స్టార్మ్ చిత్రాలను స్కాన్ చేస్తుంది. కణాల్లో 20 నానోమీటర్ల స్థాయిలో జరిగిన మార్పులను, సాధనం కణాల్లో తలెత్తిన వైరల్ ఇన్ఫెక్షన్‌ను ఆరంభ స్థాయిలోనే పసిగట్టగలదు. ఇంత చిన్నవాటిలో జరిగే వైరుధ్యాలను సంప్రదాయ విధానాల సాయంతో మానవ పరిశీలకులు గుర్తించలేరు.
- ఈ సాధనం కణాల్లోని డీఎన్ఏ అమరికలో వచ్చే తేడాలనూ పసిగట్టగలదు. అందువల్ల భవిష్యత్‌లో వ్యాధులను పర్యవేక్షించడానికి, ఆయా వ్యక్తులకు అనుగుణమైన ప్రత్యేక చికిత్సలను రూపొందించడానికి ఈ తరహా సమాచారం వైద్యులకు ఉపయోగపడుతుంది.
- నూతన వ్యాధి నిర్ధారణ విధానాలకు, రుగ్మతలను పర్యవేక్షించే కొత్త వ్యూహాలకు ఇది మార్గం సుగమం చేస్తుంది. ఇన్ఫెక్షన్ మొదలైన వెంటనే దాన్ని గుర్తించగలిగేలా ఇది సాయపడగలదు. సాధారణంగా వీటిని నిర్ధారించడానికి వైద్యులకు కొంత సమయం పడుతుంది. మానవ శరీరంలోకి ప్రవేశించిన మరుక్షణం ఈ వైరస్‌లు కణాలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయన్నది నిశితంగా పరిశీలించడానికి ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. తద్వారా మెరుగైన చికిత్సలు, టీకాలను రూపొందించడానికి వీలవుతుంది.

### సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటు

- మేడ్ ఇన్ ఇండియాలో భాగంగా సెమీకండక్టర్ చిప్‌లను తయారు చేయడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం రూ.1.25 లక్షల కోట్ల విలువైన నాలుగు సెమీకండక్టర్ ప్రాజెక్టులకు 2024, మార్చిలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద గుజరాత్‌లోని సనంద్‌లో సెమీకండక్టర్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనే కీన్స్ సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.
- ఈ ప్లాంట్ ద్వారా రూ.3,307 కోట్ల పెట్టుబడితో రోజుకు 63 లక్షల చిప్‌ల తయారీ సామర్థ్యంతో 46 ఎకరాల్లో ఈ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంట్ అనేక రంగాలకు సేవలు అందించడమే కాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది.
- భారత సెమీకండక్టర్ మార్కెట్ విలువ 2023 నాటికి రూ. 34.4 బిలియన్లు ఉండగా, 2030 నాటికి రూ.109 బిలియన్లకు చేరుతుందని అంచనా వేశారు, ఇది 2023 విలువ కంటే రెట్టింపు. అదే, 2032 నాటికి 2022 నుంచి 26.3% సమ్మేళనం వార్షిక వృద్ధి రేటు రూ.271.9 బిలియన్లకు గణనీయంగా పెరుగుతుందని అంచనా వేశారు.

**ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం):** మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సెమీకండక్టర్ చిప్‌లను దేశీయంగా అభివృద్ధి చేసి వినియోగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) ను 2021, డిసెంబర్‌లో ప్రతిపాదించింది.



### దేశంలో తొలి సెమీకండక్టర్ ప్లాంట్

- తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ (పీఎస్ఎంసీ) భాగస్వామ్యంతో టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలో తొలి సెమీకండక్టర్ తయారీ ప్లాంట్ గుజరాత్‌లోని ధోలేరాలో ఏర్పాటు చేశారు. అసోంలోని మోరిగావ్‌లో సెమీకండక్టర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. సీజీ పవర్ సనంద్‌లోని సెమీకండక్టర్ యూనిట్‌ను నిర్వహిస్తుంది.
- దేశంలో ప్రోగ్రాం ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ సెమీకండక్టర్స్ అండ్ డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ (సెమీకండక్టర్, డిస్‌ప్లే తయారీ యూనిట్ల కోసం అభివృద్ధి చేసే పథకం)ను మొత్తం రూ.76,000 కోట్ల వ్యయంతో కల్పించనున్నట్లు 2021, డిసెంబరు 21న కేంద్రప్రభుత్వం ప్రకటించింది.
- అమెరికన్ చిప్ మేకర్ మైక్రాన్ గుజరాత్‌లోని సనంద్‌లో హై ఎండ్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్. ఇది దేశంలోనే మొదటిది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి చిప్ 2024 చివరి నాటికి మార్కెట్లోకి రానుంది.

గుజరాత్, అసోంలోని రెండు ప్లాంట్లలో సెమీకండక్టర్స్ చిప్‌లో వాణిజ్య ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని టాటా గ్రూప్ భావిస్తుంది. మొత్తంగా నాలుగు సెమీకండక్టర్ యూనిట్ల పని ప్రస్తుతం జరుగుతోంది. గుజరాత్‌లో 3, అసోంలో 1.

### సెమీకండక్టర్ (అర్ధవాహక) చిప్

- అర్ధవాహకాలు (సెమీ కండక్టర్లు) ఒక ప్రత్యేకమైన విద్యుత్తు ప్రవాహ లక్షణాలు కలిగిన స్ఫటిక లేదా అస్ఫటిక ఘన పదార్థాలు. ఇవి సాధారణంగా ఇతర మూలకాలకు ఉండే విద్యుత్‌నిరోధం కంటే ఎక్కువ నిరోధం కలిగి ఉంటాయి. అలాగని పూర్తి విద్యుత్‌నిరోధకాలుగా కూడా పనిచేయవు.

### ఆధునిక సమాజానికి సెమీకండక్టర్లు కీలకం

- ప్రపంచంలో సెమీకండక్టర్ మార్కెట్లో తైవాన్, చైనా, జపాన్, దక్షిణ కొరియాలోనే 70 శాతం కేంద్రీకృతమై ఉంది.
- సెమీకండక్టర్ చిప్‌లు ఎక్కువగా పారిశ్రామిక, ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలీకమ్యూనికేషన్స్, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు.

### వీసా గడువుకు ఆమ్నెస్టీ



- యూఏఈలో వీసా గడువు ముగిసినా చట్టవిరుద్ధంగా ఉంటున్నవారికి యూఏఈ ప్రభుత్వం దిద్దుబాటు అవకాశం కల్పించింది.
- వీసా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు లేదా ఎటువంటి జరిమానా లేకుండా దేశం విడిచి వెళ్లేందుకు వీసా ఆమ్నెస్టీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం సెప్టెంబరు 1న మొదలై అక్టోబరు 30 వరకు అమల్లో ఉంటుంది.
- ఈ క్రమంలోనే యూఏఈలోని భారతీయులకు సాయం చేసేందుకు స్థానిక భారత రాయబార కార్యాలయం మార్గదర్శకాలు జారీ చేసింది.

**ఎవరికి వర్తిస్తుంది**

- పర్యాటకులు, వీసా గడువు ముగిసిన వారు తమ వీసా స్థితిని పునరుద్ధరించుకోవచ్చు లేదా ఎటువంటి జరిమానా, నిషేధాలు లేకుండా దేశం విడిచి వెళ్లిపోవచ్చు.
- యూఏఈలో జన్మించి, సరైన ధ్రువపత్రాలు లేని వారితో పాటు స్పాన్సర్ల నుంచి తప్పించుకొని అక్కడే ఉంటున్నవారికీ ఇది వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారికి మాత్రం ఈ వెసులుబాటు వర్తించదు.
- భారత్‌కు తిరిగి రావాలనుకుంటున్న వారు ఎమర్జెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకోవచ్చని దుబాయ్‌లోని భారత కాన్సులేట్ వెల్లడించింది. రెసిడెన్సీ స్టేటస్ రెగ్యులరైజ్ చేసుకోవాలనుకునే వారు స్వల్పకాలిక పాస్‌పోర్టుకు అప్లై చేసుకోవచ్చు.
- స్వదేశానికి తిరిగి రావాలనుకుంటున్న భారతీయుల ఎమర్జెన్సీ సర్టిఫికెటుకు దరఖాస్తు చేసుకోవాలని దుబాయ్‌లోని భారత కాన్సులేట్ వెల్లడించింది.
- ఇక్కడే ఉండాలనుకునేవారు మాత్రం స్వల్పకాలిక పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. దరఖాస్తు చేసుకున్న తర్వాతి రోజే ఎమర్జెన్సీ సర్టిఫికెట్ తీసుకోవచ్చని, దుబాయ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపింది.
- యూఏఈ జనాభాలో దాదాపు 30 శాతం మంది ప్రవాస భారతీయులే. దాదాపు అక్కడ 35 లక్షల మంది భారతీయులు నివాసముంటున్నట్లు అంచనా. వీరిలో 20 శాతం మంది అబుధాబీలో ఉండగా, మిగతా 80 శాతం మంది దుబాయ్ సహా మిగతా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

### విద్య, ఉద్యోగ సమాచారం

## సీఎస్ఐఆర్-సీఎంఈఆర్ఐలో..

**సీఎస్ఐఆర్-సెంట్రల్ మెకానికల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంఈఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 74
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ తదితరాలు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** సెప్టెంబర్ 30, అక్టోబర్ 1
- **వెబ్‌సైట్:** https://www.cmeri.res.in

## బెల్‌లో...

**బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** ప్రాజెక్ట్ ఇంజినీర్
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్/మెకానికల్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **చివరితేదీ:** అక్టోబర్ 2
- **వెబ్‌సైట్:** https://bel-india.in

## ఎన్ఎల్‌సీలో...

**నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సీ) ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 56
- **పోస్టులు:** ఇండస్ట్రియల్ ట్రెయినీ (ఫైనాన్స్)
- **అర్హతలు:** సీఏ/సీఎంఏ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 10
- **వెబ్‌సైట్:** https://www.nlcindia.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ ఎస్సే, చరిత్ర బిట్స్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

### 23వ 'లా కమిషన్' ఏర్పాటు



- 22వ లా కమిషన్ పదవీ కాలం 2024, ఆగస్టు 31న ముగియడంతో 23వ లా కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- ఈ కమిషన్ 2024, సెప్టెంబరు 1 నుంచి 2027, ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది.

**సభ్యులు** : చైర్‌పర్సన్ (పూర్తి కాలం): సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తి

**సభ్యులు** : హైకోర్టు ప్రస్తుత న్యాయమూర్తులు మూడేళ్ల పాటు, లేదా జడ్జిలుగా తమ పదవీ కాలం పూర్తయ్యేవరకు లా కమిషన్‌లో పూర్తికాలపు సభ్యులుగా, న్యాయశాఖ కార్యదర్శి, శాసన వ్యవహారాల కార్యదర్శులు లా కమిషన్‌లో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

### రామన్ మెగసెసే అవార్డు 2024

- 2024కి ప్రముఖ జపాన్ యానిమేటర్ హయావో మియాజాకీని రామన్ మెగసెసే అవార్డు వరించింది.
- ఆయనతో పాటు వియత్నాంకు చెందిన డాక్టర్ నుగ్యెన్, మాజీ బౌద్ధ సన్యాసి కర్మ పుంట్సో, ఇండోనేషియాకు చెందిన ఫర్విజీ ఫర్హాన్కు, థాయ్‌లాండ్‌కు చెందిన రూరల్ డాక్టర్స్ మూమెంట్ సంస్థకు ఈ పురస్కారం దక్కింది.
- ఈ ఏడాది నవంబర్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డుల ప్రదానం నిర్వాహక కమిటీ చేయనుంది.

**రామన్ మెగసెసే అవార్డు గురించి :**

- ఫిలిప్పీన్స్ దివంగత అధ్యక్షుడు రామన్ మెగసెసే స్మారకార్థం
- ఈ అవార్డును 1957, ఏప్రిల్‌లో ఏర్పాటు చేశారు.
- దీన్ని ఆసియన్ నోబెల్ ప్రైజ్‌గా పిలుస్తారు.
- ఈ అవార్డును 6 విభాగాల్లో 1958 నుంచి 2008 వరకు అందజేసేవారు. అయితే, 2009 నుంచి రామన్ మెగసెసే అవార్డు ఫౌండేషన్ పైన పేర్కొన్న ఆరు విభాగాల్లో అవార్డును ప్రదానం చేసే పద్ధతిని తొలగించింది.



- రామన్ మెగసెసే అవార్డును అందుకున్న మొదటి భారతీయుడు : వినోబా భావే- 1958-సంఘం నాయకత్వం
- రవి కన్నన్ ఆర్ - 2023 - ఆరోగ్య సంరక్షణ

### కృషినివేష్ పోర్టల్



- కృషినివేష్ పేరుతో ఇంటిగ్రేటెడ్ అగ్రి ఇన్వెస్ట్‌మెంట్ పోర్టల్‌ను మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు.
- ఈ పోర్టల్ పెట్టుబడి అవకాశాలు సంబంధిత వ్యవసాయ సమాచారాన్ని కేంద్రీకరించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మార్చగలదు.
- వ్యవసాయ వ్యాపారాలను మెరుగుపరచడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వేదిక ఈ పోర్టల్.
- వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేసుకోవడానికి, రైతులు, పారిశ్రామికవేత్తలు, ఈ రంగంలోని విభిన్న వాటాదారులకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుంది.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



# సుల్తానులు ఫర్మానాలు ఏ భాషలో జారీ చేసేవారు?




### సెప్టెంబర్ 17 తరువాయి...

71. హైదరాబాద్ సంస్థానంలో బ్రహ్మసమాజం శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1869 2) 1769
3) 1879 4) 1779

72. ప్రతిపాదన ఎ: ముల్కీ హక్కులు, పౌర హక్కులు సాధించుకునే ఉద్దేశంతో నైజాం ప్రజల సంఘాన్ని 1934లో ప్రారంభించారు.
కారణం ఆర్: నిజాం పాలనకు మద్దతుగా ఈ సంస్థను స్థాపించారు.
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

73. కింది వాటిని జతపరచండి.

| సంస్థలు/సంఘాలు | తెలంగాణలో స్థాపన |
|---|---|
| 1. హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్ | ఎ. 1892 |
| 2. హిందూ సోషల్ క్లబ్ | బి. 1929 |
| 3. హిందూ ధర్మపరిషత్ | సి. 1925 |
| 4. సొసైటీ ఆఫ్ యూనియన్ అండ్ ప్రోగ్రెస్ | డి. 1915 |

1) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి 2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి 4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

74. నిజాం కాలంలో తెలంగాణలో స్థాపించిన వివిధ సంఘాలు వాటికి సంబంధించిన వ్యక్తులను సరిగా జతపరచండి.

| | |
|---|---|
| 1. భారత మహిళా సమాజం | ఎ. రావిచెట్టు లక్ష్మీనరసమ్మ |
| 2. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ | బి. ఆక్విల్ అలీఖాన్ |
| 3. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ | సి. దేవూరి శేషగిరిరావు |
| 4. సూర్యాపేట వర్తక సంఘం | డి. పువ్వాడ వెంకటప్పయ్య |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి 4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

75. హైదరాబాద్‌లో మొదటి రైల్వే సమ్మె జరిగిన సంవత్సరం?
1) 1928 2) 1900
3) 1828 4) 1938

76. కులాలు వాటి అభ్యుదయానికి తోడ్పడిన వ్యక్తులకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

| | |
|---|---|
| 1. రెడ్డి | ఎ. రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి |
| 2. మున్నూరు కాపు | బి. బొజ్జా నరసింహులు |
| 3. గౌడ | సి. చిరాగు వీరన్న |
| 4. ముదిరాజ్ | డి. రామకృష్ణయ్య.జి |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

77. తెలంగాణలో ఆది హిందూ ఉద్యమానికి ఆద్యుడు?
1) డా.బీఆర్ అంబేద్కర్
2) బొజ్జా తారకం
3) భాగ్యరెడ్డి వర్మ
4) ఎవరూ కాదు

78. 1931 జనాభా లెక్కల్లో నిజాం ప్రభుత్వం అంటరాని వర్గాలను ఏమని పేర్కొంది?
1) పంచములు 2) హరిజనులు
3) దిగువ కులాలు
4) ఆది హిందువులు

79. తెలంగాణ దళిత ఉద్యమ పితామహుడు?
1) డా.బీఆర్ అంబేద్కర్
2) భాగ్యరెడ్డి వర్మ
3) పాపన్న 4) బొజ్జా తారకం

80. జతపరచండి.

| వ్యక్తి | బిరుదు |
|---|---|
| 1. భాగ్యరెడ్డి వర్మ | ఎ. తెలంగాణ భీష్ముడు |
| 2. బీఎస్ వెంకట్రావ్ | బి. దళిత భీష్ముడు |
| 3. ఎంఎల్ యాదయ్య | సి. హైదరాబాద్ అంబేద్కర్ |
| 4. ఆదిరాజు వీరభద్రరావు | డి. సంఘమాన్య |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

81. హిందూ మతం నుంచి ముస్లిం మతంలోకి మారిన వారిని ఏ కులంగా పిలిచేవారు?
1) దూదేకులు 2) షియాలు
3) సున్నీలు 4) సాయిబులు

82. తెలంగాణలో వృత్తిని బట్టి వాణిజ్య కులం ఏది?
1) రెడ్డి 2) జంగారి
3) వెలమ 4) పెరిక

83. 1881 లెక్కల ప్రకారం హైదరాబాద్ సంస్థానం జనాభా?
1) 98,45,594 2) 78,48,594
3) 95,48,594 4) 98,44,594

84. 2011 లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా?
1) 3,20,03,674
2) 3,50,03,674
3) 3,10,03,574
4) 3,11,53,674

85. ప్రతిపాదన ఎ: హైదరాబాద్ సంస్థానంలో అనేక మతాలు, కులాల వారు ఉన్నప్పటికీ వారంతా సోదర భావంతో జీవించేవారు
కారణం ఆర్: 1881 లెక్కల ప్రకారం హైదరాబాద్ సంస్థానంలో 90.32 శాతంలో ముస్లింలు 9.4 శాతం, క్రైస్తవులు 0.09 శాతం, జైనులు 0.098 శాతం, పార్శీలు 0.006 శాతం ఉన్నారు.
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

86. ఎవరి కాలంలో హైదరాబాద్‌ను ముస్లిం రాజ్యంగా మార్చే ప్రయత్నం జరిగింది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్
2) మహబూబ్ అలీఖాన్
3) అఫ్జలుద్దౌలా
4) నసీరుద్దౌలా

87. 1905లో తెలంగాణలో వివిధ జిల్లాల పేర్లను మార్చారు. వాటిని సరిగా జత చేయండి.

| జిల్లా | మార్చిన పేరు |
|---|---|
| 1. ఎలగందుల | ఎ. కరీంనగర్ |
| 2. పాలమూరు | బి. మహబూబ్ నగర్ |
| 3. ఇందూరు | సి. నిజామాబాద్ |
| 4. మానుకోట | డి. మహబూబాబాద్ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

88. హిందువులను ముస్లిం మతంలోకి మార్చే తబ్లిక్ ఉద్యమాన్ని ప్రారంభించిన 'మజ్లిస్-ఇ-ఇత్తేహాదుల్' సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1957 2) 1947
3) 1927 4) 1937

89. మహ్మద్ కులీ కుతుబ్‌షా తన పాలనా కాలంలో నిర్మించిన కట్టడాలు?
1) గగన్‌మహల్
2) దాద్ మహల్
3) దార్ ఉల్ షిఫా 4) పైవన్నీ

90. ఒకే కాలంలో ఒక స్థలానికి గల భాషా భేదాన్ని ఏమంటారు?
1) భౌగోళిక మాండలికం
2) ప్రాదేశిక మాండలికం
3) స్థల మాండలికం 4) పైవన్నీ

91. తెలంగాణ మాండలికానికి సంబంధించి కింది వాటిని సరిగా జతపరచండి.

| | |
|---|---|
| 1. మొక్కజొన్నలు | ఎ. పిరం |
| 2. అండ | బి. దూప |
| 3. దాహం | సి. మక్కలు |
| 4. ఎక్కువ ధర | డి. పెద్ద వంట పాత్ర |

1) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

92. సుల్తానులు ఏ భాషలో ఫర్మానాలు జారీ చేసేవారు?
1) హిందీ 2) తెలుగు
3) ఉర్దూ 4) పారశీక

93. కుతుబ్‌షాహీల కాలంలో పాలనా వ్యవస్థలకు సంబంధించి పేర్లను జతపరచండి.

| | |
|---|---|
| 1. ఆడిటర్ జనరల్ | ఎ. షాబందార్ |
| 2. సర్వ సైన్యాధ్యక్షుడు | బి. కొత్వాల్ |
| 3. పోలీస్ కమిషనర్ | సి. సర్‌లస్కర్ |
| 4. ప్రధాన రేవు అధికారి | డి. మజుందార్ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

94. దక్షిణ భారతదేశంలో ఎన్ని రకాల మాండలికాలు ఉన్నాయి?
1) 4 2) 5 3) 3 4) 6

95. కజ్జికాయలను తెలంగాణ మాండలికంలో ఏమని వ్యవహరిస్తారు?
1) గర్జలు 2) ఒరుగులు
3) గట్క 4) ఏదీకాదు

96. తెలంగాణ మాండలికానికి సంబంధించి సరిగా జతపరచండి.

| | |
|---|---|
| 1. ఐతారం | ఎ. జాగ్రత్త |
| 2. బటువు | బి. ఉపాయం |
| 3. ఇకమతు | సి. ఉంగరం |
| 4. పయిలం | డి. ఆదివారం |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

97. ఉస్మానియా యూనివర్సిటీ ఏ భాషా బోధనగా ప్రారంభమైంది?
1) హిందీ 2) ఆంగ్లం
3) ఉర్దూ 4) పారశీక

98. హైదరాబాద్‌లో సాలార్‌జంగ్ మ్యూజియం ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1951 2) 1941
3) 1949 4) 1950

99. ఆధునిక హైదరాబాద్ నిర్మాతగా ఎవరిని పేర్కొంటారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) యూసఫ్ అలీఖాన్
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) ఎవరూ కాదు

100. జంట జలాశయాలుగా వేటికి పేరు?
1) నిజాంసాగర్- అలీసాగర్
2) నిజాంసాగర్- ఉస్మాన్‌సాగర్
3) ఉస్మాన్‌సాగర్- హిమాయత్‌సాగర్
4) పోచారం రిజర్వాయర్- అలీసాగర్

101. తెలంగాణలో విస్తీర్ణ పరంగా అతి పెద్ద జిల్లా ఏది?
1) నల్లగొండ
2) భద్రాద్రి కొత్తగూడెం
3) హనుమకొండ
4) వికారాబాద్

102. వృత్తులను బట్టి ఏర్పడిన ఉప కులాల జతలను సరి చేయండి.

| | |
|---|---|
| 1. పశుపోషకం | ఎ. జంగాలు |
| 2. వాణిజ్యం | బి. గొల్ల |
| 3. పౌరహిత్యం | సి. యానాది |
| 4. గిరిజనులు | డి. పెరిక |

1) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

103. షెడ్యూల్డ్ కులాల్లో అరుంధతీయ కులానికి సంబంధించిన వృత్తి?
1) పాములు పట్టడం
2) తోలుపని
3) చెప్పులు కుట్టడం
4) పాటలు పాడుతూ భిక్షాటన

104. కులాలకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి.
1. తెలంగాణలో మాల, మాదిగలను ఆది హిందువులుగా గుర్తించారు
2. మాల, మాదిగలు షెడ్యూల్డ్ కులానికి చెందినవారు
సరైన జవాబును గుర్తించండి.
1) 1 2) 2
3) 1, 2 4) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 71.1 | 72. 4 | 73.1 | 74.1 |
| 75.1 | 76. 1 | 77.3 | 78.4 |
| 79.4 | 80. 2 | 81.1 | 82.4 |
| 83.1 | 84. 2 | 85.2 | 86.1 |
| 87.1 | 88. 3 | 89.4 | 90.4 |
| 91.1 | 92. 4 | 93.2 | 94.3 |
| 95.1 | 96. 2 | 97.3 | 98.1 |
| 99.3 | 100.3 | 101.2 | 102.1 |
| 103.2 | 104.3 | | |

**సత్యప్రకాశ్**
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్